వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 27 ఆగస్టు 2023

# విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయురాలు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు



మదనపల్లెక్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

ఉపాధ్యాయురాలు, విద్యార్థినిని చితకబాదిన సంఘటన శనివారం మదనపల్లె రూరల్ మండలంలో చోటుచేసుకుంది. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. రూరల్ మండలం దండువారిపల్లికి చెందిన నాగరాజు, లలిత దంపతుల కుమార్తె దివ్య (8) ఆదేవూరిలో ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నది. శనివారం పాఠశాలలకు వెళ్లిన దివ్య, ఉపాధ్యాయురాలు చెప్పిన వర్క్ చేయలేదని తెలిసింది. దీంతో ఉపాధ్యాయురాలు శారత విద్యార్థులతో ముక్కు చెంపలు వేయించటంతో పాటు ఉపాధ్యాయురాలు కూడా వీపుపై చితకబాదటం జరిగింది. దివ్యకు వీపుపై వాతలు పడటంతో గమనించిన తండ్రి నాగరాజు, జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు. అనంతరం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై దర్యాప్తు చేస్తునట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్వశిక్ష అభియాన్ పీడీ



మైదుకూరు ఆగస్టు 26, ప్రభాతవార్త

మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శనివారం సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ అంబవరపు ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు.అలాగే బాలుర హాస్టల్ ను మండల విద్యాశాఖ అధికారి పద్మలత కలిసి బాలుర హాస్టల్ తనిఖీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి

## కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి ఆగస్టు 26, ప్రభాతవార్త



జిల్లాలో బ్యాంకుల వారీగా ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ బ్యాంక్ మేనేజర్లు కు సూచించారు.

శనివారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధ్యక్షతన బ్యాంకర్లతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ ఆర్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్దిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన "పిఎంఈజిపి, పిఎంఎవై, స్టాండప్ ఇండియా, జగనన్న తోడు, పథకాలకు సంబంధించి అర్హత ఉన్నవారికి, యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం లక్ష్య సాధన కోసం పూర్తి స్థాయి సహకారం అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ముద్ర స్కీము ద్వారా అర్హులయిన వారందరికీ అందాల్సిన రుణాలను అందించడంలో బ్యాంకర్లు లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో 50 శాతం మంది పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి పీఎంఈజిపి పథకంలో భాగంగా బ్యాంకులు పాడి పరిశ్రమకు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధకం, చేనేత తదితర రంగాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక ప్రగతికి దోహదపడాలన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల పథకాలను అర్హులయిన లబ్దిదారులకు అందేలా బ్యాంకు అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పేదలకు ఇళ్ళు పథకంలో గృహ నిర్మాణం కోసం అదనంగా రుణాలు అవసరం అయిన మహిళలకు రుణ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ హౌసింగ్ లోన్లు మంజూరు చేసివారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను పిఎంఈజీపి ద్వారా 243 యూనిట్లకు గాను189 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 2023-24 జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ నాగరాజు, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, వివిధ బ్యాంకుల మేనేజర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాల క్యాలెండర్

## గడపగడపకు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా





కడప ఆగస్టు 26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాల క్యాలండర్ ద్వారా ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 47/2 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్ ఆధ్వర్యంలో అక్కాయపల్లి, సచివాలయం- 4 పరిధిలోని నబీకోట చౌడమ్మ గుడి ప్రాతంలోని వీధులలో ని పలు ప్రాంతాలలో పర్యటన. 108 వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం'' కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో... ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.

### ఉర్దూ అకాదమీ ట్రైనింగ్ సెంటర్, లైబ్రరీ ఆకస్మిక తనిఖీ

ఎంతమంది సిబ్బంది ఉన్నారని, ఎవరెవరు ఏం పని చేస్తున్నారని, సిబ్బంది సకాలంలో సెంటర్ కు వస్తున్నారా లేదా అని అడిగి వివరాలను తెలుసుకొని వారితో ముఖ్యంగా ఈ సెంటర్ కు ఎంత మంది వస్తున్నారని వచ్చేవారు స్ట్రేంథ్ ( ఎక్కువ సంఖ్యలో) వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, సిబ్బంది సెంటర్ కు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు.లి ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర ఉర్దు అకాడమీ ట్రైనింగ్ సెంటర్ మరియు లైబ్రరీ డైరెక్టర్ ఆయుబ్ హుస్సేన్, అధ్యాపకులు ఇలియస్, ఆయుబ్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 47 వ డివిజన్ కార్పొరేటర్ పాక సురేష్ కుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ,బాలస్వామి రెడ్డి, మున్సిపల్ డి ఈ అబీద్ బాషా, వైకాపా నాయకులు డాక్టర్ సొహైల్ అహమ్మద్, అల్లబాక్ష్, ఉమైర్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పస్తం అంజి, జమాల్ బాషా, నాయకురాళ్లు టి.వి సుబ్బమ్మ, సుశీలమ్మ ఇతర నగర కార్పొరేటర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తా

## డిప్యూటీ కలెక్టర్ సాయి హర్షిత



ప్రొద్దుటూరు రూరల్ ఆగస్టు 26, ప్రభాతవార్త

ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తానని డిప్యూటీ కలెక్టర్ గా ఎన్నికైన సాయి హర్షిత పేర్కొన్నారు. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సేవా మూర్తి మదర్ థెరిస్సా 113వ జన్మదిన వేడుకలు స్థానిక యన్.జి.ఓ హోం నందు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ సాయి హర్షిత పాల్గొన్నారు. అనంతరం విశిష్ట అతిథులైన ప్రముఖ న్యాయవాది సిపీ. సురేష్, ఎన్జీవో.హం ప్రెసిడెంట్ రఘురాం రెడ్డి , పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నా రెడ్డి, సి.వి. యస్.బన్నీ చేతుల మీదుగా ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున డిప్యూటీ కలెక్టర్ సాయి హర్షితని సన్మానించారు. అనంతరం సేవామూర్తి మదర్ థెరిస్సా 113వ పురస్కరించుకొని డిప్యూటీ కలెక్టర్ సాయి హర్షిత చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. అనంతరం రక్తదాన శిబిరం నందు పాల్గొన్న రక్త దాతలను ఆమె అభినందించారు. అనంతరం విశిష్ట అతిథి సి.వి. సురేష్ మాట్లాడుతూ చిన్న వయసులో డిప్యూటీ కలెక్టర్ స్థాయి సాధించడం అభినందనీయమని అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులను అభినందించారు. యన్.జి.ఓ అధ్యక్షుడు రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని బీటెక్ చదివి తన లక్ష సాధన కోసం పట్టుదలతో కృషిచేసిన సాయి హర్షితని సత్కరించడం చాలా సంతోషం అన్నారు. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ తను చిన్న తనం నుండి మేదర వీధిలో ఉన్నానని మా వీధి అమ్మాయి ఈ స్థాయికి రావడం చాలా సంతోషం అని ఈ కార్యక్రమం ఆ వీధిలోని వారి మధ్య నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ సాయి హర్షిత మాట్లాడుతూ తాను పేదరికం నుంచి వచ్చానని తనకోసం తన తల్లిదండ్రుల పడ్డ శ్రమ వృధా కాలేదని తెలిపారు. తను ఏ స్థాయిలో ఉన్నా కూడా తన లక్ష్యం ఒక్కటే నిస్వార్థంగా ప్రజలకు సేవ అందించడం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి తనను విశిష్ట అతిథిగా ఆహ్వానించి సన్మానించడమే కాకుండా వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థలోని సభ్యులు మాధవ, సాయి, కోట నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, అనిల్, శేఖర్,జ్యోతి,అన్సర్, శ్రీనివాసులు రెడ్డి, చంద్ర నారాయణ పాల్గొన్నారు.

# కలికిరిలో మాజీ సీఎం కిరణ్‌కు ఘనస్వాగతం..

కలికిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త:



కలికిరికి విచ్చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి కలికిరిలో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కిరణ్‌కుమార్‌రెడ్డి రాకతో కలికిరిలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అలాగే భారీ కాన్వాయ్‌తో చీకలబయలుకు వెళ్లి అక్కడ మాజీ సీఎంకు ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి కాన్వాయ్‌తో కలికిరికి బయలుదేరి వెళ్లారు. దీంతో మాజీ సీఎం ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నాయకులు మాజీ సీఎంను గజమాలతో సత్కరించి దుశ్శాలువాలతో సన్మానించారు. కలికిరిలో 30వ తేదీ వరకు కిరణ్‌కుమార్‌రెడ్డి ఉంటున్నారు. ప్రతి రోజు 3 నియోజకవర్గాల చొప్పున బీజేపీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి బీజేపీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బీజేపీ నాయకులు సాయిలోకేష్ కుమార్, అన్నమయ్య జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జి పోతగుంట రమేష్ నాయుడు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి రాజంపేట బీజేపీ నాయకులు జి.శ్రీనివాసులు, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు పి.ఆదినారాయణ, రాజంపేట బీజేపీ ఎస్సీ యువమోర్చ నాయకులు శ్రీనివాసులు, యువజన జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, కలికిరి నాయకులు రెడ్డప్పరెడ్డి, నాగ్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ సీఎం వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప, పలువురు బీజేపీ మహిళా నాయకురాళ్లు పలువురు పాల్గొన్నారు. మాజీ సీఎం పర్యటనలో వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్, కలికిరి ఎస్సై ఎస్‌కే రహీముల్లా తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# ప్రజల్లోకి వెళ్లి పార్టీకి పూర్వ వైభవం తీసుకురండి

## స్టేట్ జనరల్ బాడీ సమావేశంలో చంద్రబాబునాయుడు

రాయచోటి ఆగస్టు 26, ప్రభాతవార్త



రాష్ట్రంలోని శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జులు పార్లమెంట్ ఇన్చార్జిలు ప్రజల్లోకి వెళ్లాలని తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయము లో శనివారం జరిగిన స్టేట్ జనరల్ బాడీ సమావేశం లో నియోజకవర్గ ఇన్చార్జిలను పార్టీ కమిటీ సభ్యులకు జరిగిన సమావేశంలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని మరో 45 రోజులు నియోజకవర్గంలో నిర్వహించాలని ఈ కార్యక్రమంలో ద్వారా ప్రజల్లో మమేకమై వైసీపీ ప్రభుత్వం యొక్క అవినీతి అరాచకాలను ధరల పెరుగుదల అక్రమ కేసులు ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించినట్లు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో రాష్ట్రంలో అధికారంలోకి రావాలని దీనికోసం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అహర్నిశలు కృషి చేయాలని చంద్రబాబు నాయుడు తెలిపినట్లు రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు నియోజవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరు ను కలిసి వారికి ఉన్న సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి తెలుగుదేశం పార్టీ నాయకులకు కృషి చేయాలని చంద్రబాబు సూచించినట్లు చెప్పారు తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యంగా మహిళలను సమావేశపరిచి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను వారికి వివరించి చైతన్య పరచాలని చంద్రబాబు చెప్పినట్లు రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు

### ఆన్‌లైన్ షాపింగ్‌లో బహుమతులంటూ

# మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు

### - ప్రజలకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ సూచన..

కడప క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త:



సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా అమాయకులను మోగిస్తూ నగదు కాజేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వాట్సాప్ కాల్స్ ద్వారా అధికంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడి అమాకుల నుంచి రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. శనివారం పత్రికా ప్రకటన ద్వారా ఆయన తెలిపారు. వాట్సాప్ ద్వారా హనీ ట్రాప్, ఇతర సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అత్యధికంగా వాట్సాప్ కాల్స్ ద్వారా పలువురు తాము మోసపోయినట్లు ఫిర్యాదు చేస్తున్నారని జిల్లా తెలిపారు.

ఆన్‌లైన్ షాపింగ్ లిమిటెడ్ పేరిట మోసాలు..

ఆన్‌లైన్ షాపింగ్‌లో మొదట అమెజాన్, మీ షో, నాప్‌టోల్ పేరిట సైబర్ నేరగాళ్లు మీ ఇంటికి కొరియర్ పంపి మీరు ఒక బహుమతి గెలుచుకున్నారు. మీరు ఏ బహుమతిని గెలుచుకున్నారో తెలుసుకోవడం కోసం ఈ స్క్రాచ్‌కార్డును స్క్రాచ్ చేయాలని ఉంటుంది. వమీరు ఆ స్క్రాచ్‌కార్డులో ఏముందో తెలుసుకోవాలనే ఉత్సాహంతో దానిని స్క్రాచ్ చేయగా కారు గెలుపొందారని విలువైన వస్తువులు చూపి అవి పొందాలంటే రిజ్స్టేషన్ ఫీజు తదితర పేర్లతో నగదు కట్టించుకొని మోసాలు చేస్తారని వివరించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడ్డ బాధితులు వెంటనే ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేసేందుకు 1930 నంబరుకు కాల్ చేయాలని ఎస్పీ సూచించారు.

# సర్వాంగ సుందరంగా డైట్ మున్సిపల్ పార్కు

## పార్కు పనులను పరిశీలించిన ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి ఆగస్టు 26, ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలోని డైట్ హాస్టల్ ప్రాంగణంలో నిర్మాణ దశలో ఉన్న డైట్ మున్సిపల్ పార్క్ పనులను శనివారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. సర్వాంగ సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకింగ్ ట్రాక్, పార్క్, చిల్డ్రెన్స్ పార్క్, యోగ కేంద్రం, జిమ్ నిర్మాణాలు పూర్తి కావస్తుండడం హర్షణీయ మని ఎంఎల్ఏ తెలిపారు. పార్క్‌లో నాటిన మొక్కలును పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న గజిబో యోగ కేంద్రం పనులను , విద్యుత్ లైట్ల పనితీరును పరిశీలించారు.చిన్న పిల్లల పార్క్ నిర్మాణం పై ఆరా తీశారు. మహిళలకు రక్షణగా పోలీసు గస్తీ చేపట్టాలని సూచించారు.వాకర్లు కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీల ఏర్పాటును పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులును శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, కౌన్సిలర్ ఆసిఫ్ అలీ ఖాన్, పల్లా రమేష్, గడికోట చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ డిఈ సుధాకర్ నాయక్ , ఏ ఈ కృష్ణారెడ్డి, ఆర్ ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

# రూ.3లక్షలు విలువైన 5 తులాల బంగారు పోగొట్టుకున్న మహిళ

### - గంట వ్యవధిలో బాధితురాలికి అందజేసిన జమ్మలమడుగు సీఐ...అభినందించిన ఎస్పి అన్బురాజన్

కడప క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త:



నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం టి.ఎన్.పల్లి గ్రామానికి చెందిన జి.కృష్ణవేణి కుటుంబంతో కలిసి షాపింగ్ చేసేందుకు జమ్మలమడుగు పట్టణానికి వచ్చారు. ఈ క్రమంలో రూ.3లక్షలు విలువైన బంగారు ఆభరణాలున్న బ్యాగ్‌ను పోగొట్టుకున్నారు. దీంతో వారి ఫిర్యాదు మేరకు జమ్మలమడుగు అర్బన్ సీఐ సదాశివయ్య తక్షణం స్పందించి కానిస్టేబుళ్లు మధుసూదన్‌రెడ్డి, ఈశ్వరయ్య, రియాజ్ అహ్మద్‌లతో రంగంలోకి దిగి పట్టణంలోని తాడిపత్రి బస్‌స్టాండ్ వద్ద క్షుణ్ణంగా గాలించారు. సీసీకెమెరాలను పరిశీలించారు. బంగారు ఆభరణాలున్న బ్యాగ్‌ను వెదికి బాధితురాలికి అందజేశారు. గంట వ్యవధిలోనే శ్రమించి బాధితురాలికి బ్యాగును అందజేసిన సీఐ, సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి స్వాగతం

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి పట్టణ సరిహదు ప్రాంతమైన చీకలబైలు వద్ద బిజెపి నాయకులు ఘనస్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి బిజెపిలో చేరిన తరువాత తొలిసారిగా మదనపల్లెకు విచ్చేయడంతో రాజంపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలసి కలికిరికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఐదు నియోజకవర్గాల అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు. 27, 28, 29 మూడు రోజులు పాటు కలికిరిలో బిజెపి కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం చేయనున్నారు.

## ఘనంగా శ్రావణ శనివారం పూజలు

### భక్తులతో ఆలయాలు కిటకిట

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



శ్రావణ రెండవ శనివారం సందర్భంగా ఆలయాల్లో పూజలు వైభవంగా జరిగాయి. పట్టణ సమీపంలోని శ్రీవారి నగర్‌లో వెలిసి యున్న శ్రీ అభయలక్ష్మి నరసింహాస్వామికి విశేష అలంకరణ చేసి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్మాహకులు రమేష్‌స్వామి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఇంకా పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. శ్రావణ మాసం భక్తులు ఆలయాల్లో పూజలు నిర్వహించడం జరుగుతుంది.

## వెలుగు పాఠశాలలో మదర్‌థేరిస్సా జయంతి వేడుకలు

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అమ్మ చెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల లో శనివారం విశ్వమాత మదర్‌థెరిస్సా 113వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సమాజాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె గొప్పతనాన్ని పిల్లలు,వృద్ధులకు తెలియజేశారు. మదర్‌థేరిస్సా సేవా గుణాల భావితరాలకు స్పూర్తిదాయకంగా ఉంటాయని, ఆమె చేసిన సేవలకు ప్రపంచ దేశాల నుంచి ఎన్నో అవార్డులు, నోబుల్ బహుమతులు ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో వెలుగు కన్వీనర్ బాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, స్వీటి, విజయకుమారి, వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

మదనపల్లెక్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి శనివారం మృతి చెందింది. బి.కొత్తకోట పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పిటిఎం మండలం ఎనుగులదార్లపల్లికి చెందిన జయమ్మ (40) 24వ తేది మదనపల్లె నుంచి మంజునాథ అనే యువకుడి ద్విచక్రవాహనంలో పిటిఎంకు వెళ్లుతుండగా, బి.కొత్తకోట సమీపంలో ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జయమ్మను తిరుపతికి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తుండగా శనివారం తెల్లవారిఝామున మృతి చెందింది. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించిన బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లి కుమార్తెపై దాడి

మదనపల్లెక్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

ఇంటి దారిసమస్యపై జరిగిన ఘర్షణలో తల్లికుమార్తెపై దాడి చేసిన సంఘటన శనివారం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణశివారులోని అనపగుట్టకు చెందిన ఆదిలక్ష్మి (33), అమె చిన్నాన్న రామచంద్రల మధ్య దారి సమస్య వుంది. ఆదిలక్ష్మి ఇంటికి వెళ్లేదారికి అడ్డంగా రామచంద్ర గొడ కట్టడంతో వారిద్దరి మధ్య ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో గాయపడిన ఆదిలక్ష్మి, అమె తల్లి రాధమ్మ (57)లు గాయపడ్డారు. గాయపడిన వీరిద్దరిని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు.

## రుక్సానా హత్యకేసును సిబిఐకి అప్పగించాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



పట్టణంలో సంచలనం సృష్టించిన ప్రైవేటు లెక్చరర్ రుక్సానా హత్యకేసును సిబిఐకి అప్పగించాలని శనివారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు క్రిష్ణమూర్తి, ఏఐఎల్‌యు జిల్లా నాయ కులు సోమశేఖర్, బాస్ కన్వీనర్ ముత్యాలమోహన్, న్యాయవాది జిఆర్.సురేష్ బాబు, శ్రీరాములు మాట్లాడుతూ హత్యకేసులో ఎఫ్ఐఆర్ ఒక్కసారి నమోదైన తరువాత సవరణలు చేసుకోవచ్చునని ఫిర్యాదు మార్చడం చట్టవిరుద్ధమన్నారు. రుక్సానా కేసులో ఒకే ఎఫ్ఐఆర్‌లో రెండు ఫిర్యాదులు, రెండు ముద్దాయిల జాబితా ఉన్నదన్నారు. ఎఫ్ఐఆర్‌ను తారుమారు చేసి కొందరి ముద్దాయి పేర్లను తొలగించడం వల్ల కేసు నీరుగారే ప్రమాదం ఉందన్నారు. రుక్సానా హత్యకేసులో సిబిఐ విచారణ చేపట్టి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రుక్సానా మామ ఖాదర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి లబ్ది

కురబలకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :



నవరత్నాల్లో భాగంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి ఒక్కరూ లబ్దిపొందారని ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. శనివారం పల్లెబాటలో కార్యక్రమంలో బాగంగా వనంరెడ్డిపల్లె గ్రామ పంచాయితీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు వనంరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయితీలో గొర్లవారిపల్లె కోనంగి వారిపల్లె, ఎరుకులపల్లె, నడింపల్లి, ఆర్‌సి కురవపల్లె, గడ్డెత్తుపల్లె గ్రామాల్లో మండల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పలు గ్రామాల్లో పల్లెబాట నిర్వహించారు. సిటిఎం రోడ్డు నుంచి గొర్లవారిపల్లె వరకు సిసిరోడ్డకు రూ.55లక్షల నిధులతో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా సిటిఎం రోడ్డు నుంచి కోనంగివారిపల్లె వరకు వేసిన బిటీ రోడ్డు రూ.85లక్షలు శిలాపలకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. సమస్యలను గురించి ప్రస్తావించి అపరిస్కృత సమస్యలను నోట్‌చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, మట్లివారిపల్లె సర్పంచ్ సోమిరెడ్డి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, తహశీల్దార్ బీమేశ్వర్‌రావు, సర్పంచ్ శ్రీనివాసులు, జీవిఎస్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మత్స్యకాలనీలో ఆర్చీ నిర్మాణానికి భూమి పూజ

### సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి



ప్రొద్దుటూరు రూరల్ ఆగస్టు 26, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణ సమీపంలో ఉన్న కొత్తపల్లి గ్రామపంచాయతీలోని మత్స్య కాలనీ నందు ఆర్చీ నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి శనివారం భూమి పూజ చేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1981 వ సంవత్సరంలో మా అన్న రామచంద్రారెడ్డి సర్పంచ్ గా ఉన్నారని కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ శివచంద్రారెడ్డి తెలిపారు. అప్పట్లోనే మా అన్న చేతుల మీదుగా పేదలకు పట్టాలు కూడా ఇచ్చారన్నారు. రెండు, మూడు రోజులుగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మత్స్య కాలనీలో గత పాలకులు ఎలాంటి అభివృద్ధి చేయలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పారు . కొత్తపల్లిలో ఎంత అభివృద్ధి చేసింది ప్రజలను అడిగితే చెబుతారని తెలిపారు. లింగాపురం గ్రామంలో కూడా పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని నేటి సమస్యను కూడా తీర్చారని వివరించారు . ఇన్ని పనులు చేసిన గత పాలకులు చేయలేదని ఎమ్మెల్యే చెప్పడం దారుణం అన్నారు. అంతా ఎంతో పనులు చేయకుండా ఉంటే ప్రజలు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. తాను వచ్చినప్పటి నుంచి కూడా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు .రమణారెడ్డి ఉన్నప్పుడు కూడా ఎంతో అభివృద్ధి చేశారని, రోడ్లు కాలువలు నిర్మించాలని చెప్పారు అని అన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నియోజకవర్గ పెద్దగా ఉండి ఒక సర్పంచ్ లేకుండా భూమి పూజ ఎలా చేస్తారని ఇది సర్పంచ్లందరికీ అవమానం కాదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్థానంలో ఉండి ఇలా చేయవచ్చా అని ప్రశ్నించారు. సర్పంచ్కు గ్రామపంచాయతీలో జరిగే అభివృద్ధి గురించి చెప్పరా అని అన్నారు. తాము సోమవారం వర్కర్ వచ్చిన తర్వాత చేస్తామని అనుకున్నామని అయితే వర్క్ ఆర్డర్ కు రాకుండానే ఎమ్మెల్యే పనులు మొదలుపెట్టించడం బాధాకరమన్నారు .ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. రెబల్ రెబల్ అని అంటున్నారని మత్స్య కాలనీలో తనకు రెబెల్గా ఎమ్మెల్యే నామినేషన్ వేయించారని తెలిపారు .తన కొడుకును నామినేషన్ వేయించిన తర్వాత వేయించింది ఎమ్మెల్యే కాదా అన్నారు .మా ఇంటిలో ప్రాణాలు పోగొట్టుకున్న కూడా ఎక్కడ మేము మాట్లాడలేదని తెలిపారు. రెబల్ అంటే తాను ఒప్పుకోనని అన్నారు. ఎమ్మెల్యేగా ఉండి ఇలాంటి పనులు చేయడం సబబు కాదన్నారు. డెవలప్ చేయాలంటే గడపగడపలో చెప్పిన పనులన్నీ ఒకటొకటిగా చేస్తున్నామని తనపై కక్ష సాధింపుగా ఎమ్మెల్యే వస్తే ఇంకా సాధింపుగానని చెప్పారు.కొనిరెడ్డి వంశం కక్ష సాధింపులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రోడ్లపైన రోడ్లు వేస్తుంటే ఎందుకు అధికారులు చూస్తూ ఊరుకున్నారని ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు వ్యవహరిస్తే తాను జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని రెండు మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి, వార్డు ప్రజలు ,కార్యకర్తలు, పాల్గొన్నారు

## పంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు సహకరించాలి

### – సర్పంచ్ ఎ.రెడ్డిరామ్

కలికిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త:



పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు వార్డు సభ్యులు తనకు సహకరించాలని మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్త హరిజనవాడలో పైప్‌లైను ఏర్పాటుకు పాత హరిజనవాడలో పైపులైను మరమ్మతులు చేయించేందుకు పంచాయతీల్లో వీధిలైట్లు ఏర్పాటు చేసే విధంగా సమావేశంలో చర్చిండచం జరిగింది. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు సభ్యులు సహకరించాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన మైనార్టీ యువ నాయకులు

కలికిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త:



రాజంపేట పార్లమెంటు ఎంపీ లోక్‌సభ ప్యానల్ స్పీకర్ వెంకట మిథున్ రెడ్డిని శనివారం కలికిరి మండలం వైసీపీ మైనార్టీ యువ నాయకుడు వేంపల్లె బావాజీ తన అనుచరులతో కలిశారు. ఈ సందర్భంగా కలికిరిలోని జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించి త్వరలో ప్రపారంభించేందుకు అవకాశం కల్పించాలని ఎంపీని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ స్పందిస్తూ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేయిస్తామని వారికి భరోసా కల్పించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి యువత కృషి చేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యువనాయకులు జాకీర్, మునీర్, మధు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలు ఓటర్ల జాబితా సిద్దం చేయాలి

### మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



పట్టణంతో పాటు రూరల్ మండలాల్లో బిఎల్‌ఓలు ఇంటింటా తిరిగి నిక్కచ్చిగా ఓటర్ల జాబితాను సిద్దం చేయాలని మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. శనివారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో రూరల్ మండలానికి సంబం ధించిన బిఎల్‌ఓలు, బిఎల్‌ఏలతో ఓటర్ల జాబితాకు సంబంధించి సమీక్ష సమా వేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని టౌన్‌హాలులో మున్సిపల్ పరిధి లోని బిఎల్‌ఓలు, పోలింగ్ బూత్ ఏజెంట్లతో మున్సిపల్ కమీషనర్ ప్రమీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేరు ఉండి డోర్‌నెంబర్‌లో లేనివారు, వివాహాలు చేసుకొని బయట ప్రాంతాలకు వెళ్ళిన వారు, మృతి చెందిన ఓటర్లను తొలగించాలన్నారు. ఓటర్ల పేరు డోర్ సిప్టింగ్‌లో కూడా ఫారం-8ను పూర్తి చేసి సిప్టింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎలక్షన్ కమీషన్ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. బిఎల్‌ఓలపై ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### నియోజకవర్గ కన్వీనర్ లీలాశ్రీనివాస్

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కన్వీనర్ లీలా శ్రీనివాస్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఇందిరానగర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మదనపల్లె పట్టణం, రూరల్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదుపై పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం విస్తృతంగా చేపట్టి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్రరెడ్డి, షామీర్, ముభాకరక్‌ఖాన్, రాజకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సర్వేకు సహరించాలి

గాలివీడు ఆగస్టు 26, ప్రభాతవార్త



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా పరిశీలన ,సర్వేకు సహకరించాలని తహశీల్దార్ దైవాదీనం అన్నారు. కార్యాలయంలో ఓటర్ల జాబితా కు సంబంధించి బిఎల్ఓ, బిఎల్ ఏ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, నమోదుకు అన్ని రాజకీయ పార్టీలు మండల యంతంగానికి సహకరిస్తూ పారదర్శక ఓటరు జాబితా తయారిలో భాగస్వామ్యం కావాలన్నారు .ఇంటింటా సర్వేతో పాటు అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయడం, డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి తొలగింపునకు ధరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. ఒకే రకమైన ఫొటోలు, మరణించిన వారు,ఒకే ఓటరు వేర్వేరు చోట్ల నమోదు వంటి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలంగించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అన్నారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రా ల్లో ఓటర్ల జాబితాపై సర్వే జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఫారం 6, 7, 8 ల్లో మార్పులు, చేర్పులు, మరణించిన వారి విషయంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ఎప్పటికప్పుడు సర్వే జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లకు సమాచారం అందించాలని తెలియజేసారు. బి ఎల్ ఓ లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ ఉన్నాడా లేదా క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని సూచించారు. వీలైనంత త్వరగా ఓటర్ల సర్వే ను పూర్తిచేయాలని అన్నారు. కార్యక్రమంలో డి టిలు తిమ్మా రెడ్డి, రీసర్వే డిటి రెడ్డి బాబు,అర్ ఐ బాలాజీ, బి.ఎల్. ఏలు, బిఎల్ఓ, వీఆర్వోలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా సేవలు వెలకట్టలేనివి : ఎంపిపి

వీరబల్లి ఆగస్టు 26, ప్రభాతవార్త



నిరుపేదలకు ,అనాధలకు మదర్ తెరిస్సా చేసిన సామాజిక సేవ ఎంతో గొప్పదని ఎంపీపీ రాజేంద్ర నాధ్ రెడ్డి, అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రం లోని మదర్ తెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది కుష్ఠు రోగులకు, వృద్దులకు,అనాధలకు నిస్వార్థ సేవలందించిన గొప్ప మానవా మూర్తి మదర్ తెరిస్సా అన్నారు. ప్రతి ఒక్కరూ మదర్ తెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లేశ్వరి, విఆర్డీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ చంద్రుడు, ఉపాధ్యాయులు కుమార్, రాజశేఖర్, వేణు మాధవ్ రాజు, రెడ్డయ్య పాల్గొన్నారు.

## పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : ఎంపిపి

వీరబల్లి ఆగస్టు 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో ఏలాంటి లోటు లేకుండా ఏర్పాటు చేస్తానని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా ఇన్చార్జి హెడ్మాస్టర్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది కలిసి పాఠశాలలోని అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ లను పరిశీలించారు అనంతరం లైబ్రరీని పరిశీలించగా ఇంకా లైబ్రరీలో బెంచ్‌లు డెస్క్‌లు కావాలని ఉపాధ్యాయులు ఆయనను కోరారు దానికి ఎంపీపీ తన సొంత నిధులతో కుర్చీలు బల్లలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం 9వ తరగతి విద్యార్థులు వాల్ క్లాక్ ను గ్రంథాలయానికి సమర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి వీఆర్డీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పాటశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు మండలాధ్యక్షులుగా డాక్టర్ సయ్యద్ అహ్మద్‌బాషా

రైల్వేకోడూరు ఆగస్టు 26, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు అసెంబ్లీ కన్వీనర్ షేక్ అల్లాబకాష్ సమక్షంలో రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్చార్జి గోశాల దేవి స్టేట్ యస్.సి సెల్ కన్వీనర్ శాంతయ్య ఆధ్వర్యంలో రైల్వే కోడూరు మండల అధ్యక్షులుగా కంటి డాక్టర్ సయ్యద్ అహ్మద్ బాషా గారిని ఏకగ్రీవంగా ఎంపిక చేసిన రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ నరేష్, ఉపాధ్యక్షుడు ఉభయ్ తుల్లా, సమన్వయ కమిటి సభ్యులు తౌసిఫ్, రత్నాకర్ రెడ్డి,తారక, రమేష్, కళావతి, వెంకటేష్, మహమ్మద్ అబిద్ అన్సారీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆదరణ పొందుతున్న చల్లా రాజగోపాల్ అన్నదానం

ప్రొద్దుటూరు ఆగస్టు 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో గత కొన్ని మాసాలుగా తన ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ప్రజాదరణ పెరగడం సంతోషంగా ఉందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ సమీపన శ్రావణ శనివారం సందర్భంగా ఆయన ప్రత్యేకమైన ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని మాసాలుగా ప్రతి శనివారం పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కార్యక్రమానికి రోజు రోజుకి ప్రజా దరణ పెరగడం సంతోషకరంగా ఉందన్నారు. భోజనం చేసిన ప్రతి ఒక్కరూ తమ సంతృప్తిని వ్యక్తం చేయడం ఆనందదాయకమన్నారు. తన శక్తి ఉన్నంత మేరకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉంటానని ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వారు కడుపునిండా భుజించి అన్నదాత చల్ల రాజగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతంపల్లి రమణ బోడె ప్రసాద్ శివ నల్లం శంకర్ జయచంద్ర యేసునాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా కమిటీలో స్థానం కల్పించిన సిఎం, ఎమ్మెల్యేకు అభినందనలు

### పల్లపోతుల కిరణ్మయి

మైదుకూరు ఆగస్టు 25,ప్రభాతవార్త



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో మైదుకూరు పట్టణానికి చెందిన పల్లపోతుల కిరణ్మయిని జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు ఆమె, ఆమె కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ అవకా శం కల్పించిన సిఎం జగ న్మోహన్ రెడ్డికి, కడప ఎంపి అవినాష్ రెడ్డికి,కడప మేయర్ సురేష్ బాబు మరియు మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి గారికి ధన్యవాదములు తెలి పారు, ఈ సందర్భంగా శనివారం మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘు రామిరెడ్డిని అయన నివాసంలో కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మా నించారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహాన్ని తొలగించాలి

### బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు వినతి

ప్రొద్దుటూరు ఆగస్టు 26, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం వైఎంఆర్ కాలనీ ప్రవేశ ద్వారం వద్ద ఎర్ర మునిరెడ్డి కి చెందిన రెండవ విగ్రహాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నారని వెంటనే ఆ విగ్రహాన్ని తొలగించాలని కోరుతూ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీని వాసులు విజ్ఞప్తి చేశారు శనివారం స్థానిక తహసిల్దారు, ఆర్ అండ్ బి అధికారులకు, మున్సిపల్ కమిషనర్ మరియు పోలీసులకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే ఎర్ర మునిరెడ్డి విగ్రహం టీ.బి. సర్కిల్లో ఉందని రెండవ విగ్రహాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకంగా బిజెపి ఆందోళన చేసినప్పుడు విగ్రహాల ఏర్పాటుపై సుప్రీంకోర్టు సూచించిన విధి విధానాలు పాటిం చాలని కలెక్టర్ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఆ ఉత్తర్వులను లెక్క చేయకుండా కొత్త విగ్రహం ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. ఈ విగ్రహ ఏర్పాటును బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## వర్షాధార పంటలపై అవగాహన

రామాపురం ఆగస్టు 26, ప్రభాతవార్త



మండలం లోని గోపగుడి పల్లి పంచాయతీ గొల్లపల్లి లో రైతు ఎమ్. నరసింహ రాజు వర్షాధార పంటగా సాగు చేసిన వేరుశనగ పంట 60 రోజుల వయసుతో ఉండగా, వర్షాభావ పరిస్థితుల వలన పంట ఎండు తుంటే యూరియా ద్రావణం పిచికారి చేయించి రైతులకు అవగాహన కల్గించి నట్లు మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. రైతులు ప్రస్తుతం నెల కొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన ఎక్కడైనా వేరుశనగ పంట ఎండిపో తుంటే రైతులు వెంటనే 2యూరియా ద్రావణం తయారు చేసుకొని పంట పై పిచికారి చేసుకుంటే ఆకులను తడిగా వుంచటం ద్వారా వెంటనే పంట వాడి పోకుండా 7 నుండి 10 రోజుల వరకు పంటను కాపాడుకోవచ్చుననీ అన్నారు. ఈ లోగా వర్షం వస్తే పంట పూర్తిగా నష్ట పోకుండా ఉంటుందన్నారు. 2 యూరియా ద్రావణం తయారీ విధానం 20 గ్రాముల యూరియాను లీటర్ నీటిలో కలిపితే వచ్చే ద్రావణం యూరియా అని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో రైతు బరోసా సిబ్బంది బి. శ్రీకాంత్, ఏ. అశోక్,రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ సర్వేపై రాజకీయ పార్టీల బిఎల్‌ఎలను బిఎల్‌లతో సమావేశం

వీరబల్లి ఆగస్టు 26, ప్రభాతవార్త



ఓటర్ వెరిఫికేషన్‌కు సంబంధించి స్థానిక ఎంపీడీవో సభా భవనంలో శనివారం ఆయా రాజకీయపార్టీల బి ఎల్ ఏ లకు బిఎల్ఓలతో తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమమైన ఓటర్ జాబితాను రూపొందించేందుకు బిఎల్ఏలు, బిఎల్ఓలకు సహకరించాలని తెలియజేశారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు రాజకీయ భేదాభిప్రాయాలకు తావు లేకుండా తమ విధులను నిర్వహిస్తామన్నారు ఈ సమావే సానంతరం మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు మాట్లాడుతూ బిఎల్ఏ లు అందించే ప్రతి దరఖాస్తును బి ఎల్ వో లు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు బిఎల్ఓ లు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేయాలని కోరారు. తమ పార్టీ తరపున బిఎల్ఏలు తమ వంతు సహకారం అందిస్తారని తెలియజేశారు. 2023 డిసెంబర్ నెల ఆఖరులోపు 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ,టిడిపి బిఎల్ఏలు ఆంజనేయుల రెడ్డి, జయచంద్రా రెడ్డి ,నేతి రమేష్ బాబు, రామకృష్ణంరాజు, సుధాకర, దుర్గంఆంజనేయులు, భాస్కర్ రాజు, బాలరాజు, ప్రసాదరాజు, నాగప్ప నాయుడు , సీతారామరాజు పవన్,నరసింహులు, పలు పార్టీలకు చెందిన బి ఎల్ లు,బి ఎల్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌గా అమర్‌నాథ్

రాయచోటి ఆగస్టు 26, ప్రభాతవార్త



రాయచోటి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్‌గా అమర్‌నాథ్ శనివారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు తిరుపతి ఆర్ఎంఎస్ కు బదిలీ అయ్యారు రాజంపేటలో పని చేస్తున్న అమర్‌నాథ్ రాయచోటి ఇన్స్పెక్టర్ గా నియమిస్తూ కర్నూల్ పోస్ట్ మాస్టర్ జనరల్ బదిలీ చేశారు రాయచోటి సబ్ డివిజన్‌లో తపాలా కార్యకలాపాలు చిన్న మొత్తాల పొదుపు గ్రామీణ తపాలా బీమా తదితర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఖాతాలు తెరిపించి తపాలా శాఖ ఆర్థిక అభివృద్ధికి మెయిల్ వర్సెస్ రాజశేఖర్ రెడ్డి కృష్ణా నాయక్ ల సహాయంతో గ్రామీణ తపాలా ఉద్యోగుల ద్వారా ముందుకు తీసుకెళ్తానని అమర్ నాథ్ తెలిపారు.

## దేశభక్తిని పెంపొందించేందుకే నా భూమి - నాదేశం : ఎంపిపి

వీరబల్లి ఆగస్టు 26, ప్రభాతవార్త



దేశ భక్తిని పెంపొందించేందుకే నా భూమి నా దేశం కార్యక్రమన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీపీ రాజేంద్రనాధ్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఎంపి డీఓ మల్లేశ్వరి, విఆర్డీఎస్ సురేంద్రరెడ్డిలతో కలసి వీరబల్లి జిల్లా పరిషత్ హైస్కూలు నందు నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేల చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు నా మట్టి నా దేశం గురించి వివరించారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి సేకరించిన మట్టిని దేశ రాజధాని ఢిల్లీకి పంపడానికి ఎన్వైకె ప్రతినిధి విఆర్డీఎస్ సురేంద్రరెడ్డికి మట్టి కలశాన్ని ఎంపీపీ,ఎంపీడీఓ లు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కుమార్, రాజశేఖర్, వేణు మాధవ్ రాజు, పంచాయతీ సెక్రటరీ చంద్రుడు ,రెడ్డయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



గాలివీడు ఆగస్టు 26, ప్రభాతవార్త

రెండవ శనివారం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ముఖ్యంగా గాలివీడు పట్టణం పెద్దూరు బ్రాహ్మణవీధిలో కొలువైవున్న దక్షిణ ముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఉదయం నుండే ఆంజనేయ స్వామి దర్శనార్థం భక్తులు బారులు తీరారు.అర్చకులు ఆనంద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాదాపు 400 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే అరవీడు ఆంజనేయ స్వామి ఆలయంలో నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా,బురుజుపల్లి-1 రామాలయంలో విగ్రహప్రతిష్ఠ మోహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గండిమడుగు ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు.

# కువైట్ సరిహద్దుల్లో రోడ్డు ప్రమాదం

## కుటుంబం సజీవ దహనం



రోడ్డు ప్రమాదంలో సజీవ దహనమైన గౌస్ కుటుంబం



కాలిపోయిన కారు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

ఓ రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని సజీవ దహనం చేసింది. కుటుంబం మొత్తం వాహనంలో ఉండడంతో కాలి బూడిదయ్యారు. ఈ విషాద సంఘటన కువైట్ సరిహద్దుల్లో సౌదియా దేశం పరిధిలో శుక్రవారం జరిగింది. సంఘటన స్థలంలో కారు మొత్తం కాలిపోవడంతో ఆచూకి తెలిసేందుకు ఆలస్యమైంది. వివరాల్లోకి వెళితే రాజంపేటలో కొంతకాలం నివాసం ఉన్నా మహమ్మద్ యహాన్‌గౌస్ (35) కొంతకాలం రాజంపేటలో నివాసం ఉన్నారు. ఆ తర్వాత తండ్రి ఉద్యోగరీత్యా ప్రకాశం జిల్లాలోను, ఆ తర్వాత మదనపల్లెలో స్థిరపడ్డారు. కొంతకాలం బెంగుళూరులో కూడా పనిచేశారు. గత పదేళ్లుగా గౌస్ కువైట్‌లో ఉద్యోగం చేస్తున్నారు. భార్య తబ్రిక్ సర్వర్ (31) కుమారులు మహమ్మద్ దామిల్‌గౌస్(2), మహమ్మద్ ఇహాన్ గౌస్(4)లు కూడా కువైట్‌లోనే ఉంటున్నారు. వీరు నలుగురు టూరిస్టు వీసాపై కొద్ది రోజుల క్రితం కువైట్ నుంచి సౌదీ అరేబియాకు వెళ్లారు. సౌదీ నుంచి తిరిగి వస్తుండగా గౌస్ ప్రయాణి స్తున్న ఫోర్డ్ కారు ఓ భారీ ట్రైలర్‌ను ఢీకొనడంతో 2 వాహనాలు కాలి బూడిదయ్యాయి. దీంతో నలుగురు సజీవ దహనం కావడంతో పాటు ప్రయాణ పత్రాలు కూడా కాలిపోయాయి. అయితే కొంతవరకు కాలిపో యిన కువైట్ ఐడి కార్డు దొరకడంతో మృతుల ఆచూకి తెలిసింది.

# వైద్యులుఅందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి



**చిట్వేలి, ఆగస్టు 26 ప్రభాతవార్త**

చిట్వేలి ప్రాథమిక ఆసుపత్రిలో వైద్యులు అన్నివేళలా అందుబాటులో ఉండి సకాలంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని చిట్వేలి మానవతాశాఖ బాధ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ వైద్యులు మేరిని కలిసి విషయం వివరించామన్నారు. శుక్రవారం రాత్రి రాపూరు ఘాట్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం, పలువురు గాయపడడం బాధాకరమన్నారు. తీవ్రంగా గాయపడ్డ వారికి అందుబాటులో ఉన్న సిబ్బంది మాత్రమే వైద్యం అందించారని, ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు ఉన్నట్లయితే మెరుగైన వైద్యం అందుతుందని వారన్నారు. కోడూరు, రాజంపేటకు వెళ్లాలంటే సుమారు గంటల సమయం పడుతుందని, అత్యవసరాల్లో అక్కడికి చేరేలోపే ప్రాణాలు పోయే పరిస్థితి లేకపోలేదని వైద్యులకు వివరించమన్నారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని వైద్యులు మేరి తెలిపినట్లు చిట్వేలి మానవతా శాఖ బాద్యులు సురేంద్రారెడ్డి, సాయిరాం, మునిరావులు తెలిపారు.

# అయ్యన్నా! అన్యాయంగా మాట్లాడవద్దు అన్నా!!

## ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

అయ్యన్నా... అన్యాయం మాట్లాడవద్దు అంటూ అయ్యన్నపై ఆక్రోషాన్ని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఇటీవల తెలుగుదేశంపార్టీ యువగళంలో అరగుండు అయ్యన్నపాత్రుడు నీతి తప్పి మాట్లాడుతున్నారని అతని పద్ధతి మార్చుకోకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్ర ఒక ఆష్యాస్పద యాత్ర అని అన్నారు. రాష్ట్రంలో వైసిపికి తిరుగులేని మెజారిటి రానున్నదని, కేవలం సొల్లు కబుర్లు చెప్పుకునేందుకు అప్పుడప్పుడు లోకేష్ యాత్రలో తెలుగుదేశంపార్టీ సభలను పెట్టి అందులో కేవలం కొంతమందిని టార్గెట్ చేసుకుని మాట్లాడటం పద్ధతి కాదని వారు అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో చేరిన కంటివైద్య నిపుణులు



**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు కంటివైద్య నిపుణులు సయ్యద్ అహ్మద్‌బాషా అన్నమయ్య జిల్లాలోని జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యాలయంలో అసెంబ్లి కన్వీనర్ షేక్ అల్లాబకష్ ఆధ్వర్యంలో గోశాల దేవి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీకి ముమ్మరంగా సేవ చేస్తానని అన్నారు.

# నేడు ఆకేపాడులో ఉచిత మెగా కంటివైద్య శిబిరం

## వారం రోజుల పాటు ఐ క్యాంపు అక్కడే ఆపరేషన్‌లు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 26 ప్రభాతవార్త**

రాజంపేట మండలంలోని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి నివాసం ఆకేపాటి ఎస్టేట్‌లో నేటి నుంచి వారం రోజుల పాటు మెగా కంటివైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వారం రోజుల పాటు అక్కడే ఉచిత కంటిపొర చికిత్స శిబిరాన్ని చెన్నై శంకర నేత్రాలయ, కంటివైద్యశాల మొబైల్ ఐ క్యాంపు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వల్లూరు మాధవిలత, రమేష్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ కంటివైద్య శిబిరంలో ఆదివారం నుంచి సెప్టెంబరు 3వ తేది వరకు శిబిరానికి వచ్చే వారి కంటిపొర పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం ఆపరేషన్‌లు అవసరమైన వారికి మొబైల్ ఐ సర్జికల్ యూనిట్‌లో ఆపరేషన్‌లను నిర్వహిస్తారు. చికిత్సకు వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు జిరాక్స్, మొబైల్ ఫోన్ తీసుకురావాలన్నారు. చికిత్సకు వచ్చినవారికి ఆపరేషన్ కాని, ఐఒఎల్ లెన్స్ కాని, కంటి అద్దాలు, మందులు కూడా ఉచితంగా అందజేస్తామని అమర్‌నాధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వైద్యశిబిరం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆపరేషన్ అనంతరం రోగులను ఇంటికి కూడా పంపించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని కడప, అన్నమయ్య జిల్లాల్లోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వరసిద్ధ వినాయక విగ్రహ ప్రతిష్ట

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

వరసిద్ధ వినాయకుడు ఎక్కడ ఉంటాడో అక్కడ ఐశ్వర్యాలు ఉంటాయని పలువురు ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం కడప నగరంలోని రామరాజుపల్లెలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన టీడీపీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, డా.కృష్ణకిశోర్‌రెడ్డి, నందిలం అనిల్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రామరాజుపల్లిలో వెలసిన వరసిద్ధి వినాయకస్వామి భక్తుల నమ్మకాలు పెంచి ఇక్కడ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలు కోరికలు తీర్చే దేవుడుగా విలసిల్లాలని వారు కోరారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి అన్నదాన కార్యక్రమం చేశారు. వరసిద్ధి వినాయకుని భక్తులందరూ పాల్గొని తీర ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

ఉమ్మడి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర నుంచి వేలాది రూపాయలు వివిధ ఫీజుల రూపంలో వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణం ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నగర అధ్యక్షుడు గణేష్, నగర కార్యదర్శి శ్రీనాథ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఆర్‌ఐవో రమణమూర్తిరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు భరత్‌కుమార్, హబీబుల్లా, నాగన్న, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోవిందుని సేవకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు

## – టీటీడీ పాలకవర్గ సభ్యులు సిద్దవటం యానాదయ్య

**కడప కార్పొరేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామికి ఒసేవ చేసుకునే భాగ్యం కలగడం అదృష్టంగా, సుకృతంగా భావిస్తున్నానని తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గ సభ్యులు సిద్దవటం యానాదయ్య తెలిపారు. శనివారం కడప నగరంలో హెడ్‌పోస్టాఫీస్ ఎదుట ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యానాదయ్య మాట్లాడుతూ టీటీడీ పాలక వర్గ సభ్యులుగా నాకు అవకాశం కల్పించినందుకు సీఎం వైఎస్.జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి, వైకాపా కేంద్ర కార్యాలయం పార్టీ పర్యవేక్షకులు లేళ్ల అప్పిరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యునిగా మొదటిసారిగా నాయీ బ్రాహ్మణులకు జగన్ ప్రభుత్వం అవకాశం కల్పించిందని కొనియాడారు. ఈ అవకాశం నాకు రావడం గొప్ప వరంగా



భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆర్.వి.రమణ, నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.





**కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

అనాథలకు, రోగులకు తన వంతుగా సేవలందించి అందరి చేత అమ్మ అని పిలవబడిన సేవామూర్తి భారతరత్న మదర్‌థెరిసా అని జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగాల సంఘం, జిల్లా పెన్షన్ల సంఘం గౌరవ సలహాదారులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావు అన్నారు. శనివారం ఉదయం పాత కలెక్టరు కార్యాలయం వద్ద ఉన్న జిల్లా పెన్షన్ల సంఘం కార్యాలయంలో భారతరత్న మదర్ థెరిసా జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు, కోశాధికారి నగేష్, నారాయణ, మల్లయ్య, వి.వెంకటేశ్వరాచారి, నాగయ్య, సుబ్బరాయుడు, వర్మ, అబ్దుల్ రాయల్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రముఖ న్యాయవ్యాధి షేక్ అమీన్‌పీర్ ఆధ్వర్యంలో మదర్‌థెరిసా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీఎస్‌ఐ పాఠశాలలో థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి..

## – ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, ఎమ్మెల్యే రవిరెడ్డి..



**కడప కార్పొరేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, జిల్లాతో పాటు కడప నగరం కూడా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా పేర్కొన్నారు. శనివారం కడప కార్పొరేషన్ 15వ ఆర్థిక సాధారణ నిధుల నుంచి చెమ్ముమియాపేట పరిధిలో రూ.1.60కోట్ల వ్యయంతో పార్కును, ఐటీఐ సర్కిల్ వద్ద ఉన్న గాంధీ పార్కు, రూ.13.35లక్షలతో అభివృద్ధి, నగరంలోని బాలాజీనగర్‌లో రూ.20.42లక్షలతో హిందూ స్మశాన వాటికలను ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, వైకాపా నాయకులు శ్రీనివాసులురెడ్డి, రామకృష్ణారెడ్డి, హేమంత్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెమ్ముమియాపేట ప్రాంతంలో సుమారు రూ.2కోట్ల వ్యయంతో ఒక పార్కును ప్రారంభంచడం జరిగిందన్నారు. కడప నగరాభివృద్ధిలో భాగంగానే కడప నగరంలో ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు, ఐడిల్ ఉన్న ప్రాంతాలను, ఫ్లై ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం అయిన తరువాత ఫ్లై ఓవర్ కింద ప్రాంతాలు ఉపయోగకరంగా ఉండేందుకు ఆలోచన చేసి వాటన్నింటినీ గుర్తించి అనేక ప్రాంతాల్లో కూడా పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలి, పార్కులు అభివృద్ధి చేయాలని ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు, చిన్న పిల్లలు ఆడుకునేందుకు, సాయంకాలం ఒక ఆహ్లాకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు నగరంలో ఐదు లేక ఆరు పార్కులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద దాదాపు రూ.2కోట్ల వ్యయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి పార్కును తీసుకురావడం జరిగిందని చెప్పారు. అదే విధంగా 44వ డివిజన్ పరిధిలో గాంధీ విగ్రహం వద్ద రూ.13.35లక్షల వ్యయంతో గాంధీ పార్కును ప్రజల కోసం తీర్చిదిద్దాలనే ఆలోచనలతో అభివృద్ధి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. నగరానికి రూ.2వేల కోట్లను అభివృద్ధి కోసం కేటాయించడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. ఇప్పటికే రోడ్ల అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే రవిరెడ్డి, సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పి.సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్ ముంతాజ్‌బేగం, డైరెక్టర్ తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకులు అఫ్జల్‌ఖాన్, స్థానిక కార్పొరేటర్లు వి.హేమలత, రామకృష్ణారెడ్డి, షేక్ మొహమ్మద్ షఫీ, పాకా సురేష్, బండి ప్రసాద్, సూర్యనారాయణ, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జమాల్‌బాషా, సునీల్‌కుమార్, వీరారెడ్డి, శివకుమార్, ప్రసాద్, నంద, దాసు, మోహన్, రాజశేఖర్, కాంట్రాక్టర్ రాజా, మున్సిపల్ ఎస్ఈఈ రత్నాల రాజు, డీఈఈ అబిద్ హుసేన్, ఏఈ దిల్షాద్, అంజినీకుమార్ పాల్గొన్నారు.

# అందుబాటులోకి బీఎస్ఆర్ మార్ట్



**కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

కడప నగరంలోని శ్రీ విజయదుర్గా దేవి ఆలయం ఎదురుగా మా సొంత భవనంలో బీఎస్ఆర్ మార్ట్‌ను కడప నగర ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని బోరెడ్డి తిరుపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఎస్ఆర్ మార్ట్‌లో అన్ని రకాల కిరాణా వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, స్టేషనరీ, ఇంటికి అవసరమైన ఎలక్ట్రికల్ పరికరాలు అనుకూలమైన ధరలకు లభిస్తాయన్నారు. అలాగే మావద్ద కొన్న ప్రతి వినియోగదారునికి ఒక ఉచిత బహుమతి అందిస్తామని, వెయ్యి రూపాయలపైన కొన్న వారికి 38 వస్తువుల మీద అదనపు బహుమతి అందిస్తున్నామన్నారు. అలాగే ఉచిత డెలివరీ సదుపాయం కలదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బంధువులు, మిత్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపుగా సత్కారాలు..



**కడప కార్పొరేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

మదర్ థెరిసా జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్షణ స్వచ్ఛంద సంస్థ 11వ వార్షికోత్సవ సందర్భంగా రక్షణ వ్యవస్థాపకులు పల్లెకొండు సంతప్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కడప ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహంలో సమాజం కోసం విశిష్ట సేవలు అందించిన వారిని సత్కరించారు. సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, రోటరీ క్లబ్ ఛైర్మన్ సమరనాథ్‌రెడ్డి, మేము సైతం సంస్థ, పోలీసు కానిస్టేబుల్ అయ్యావారయ్య, ఎ1 అంబులెన్స్, వైసీపీ నగర అధ్యక్షులు నాగరాజు, మదర్‌థెరిసా వికలాంగుల సేవా సంఘం ప్రసన్నకు మార్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. వారి సేవలను గుర్తిస్తూ రక్షణ వ్యవస్థాపకులు పల్లెకొండు సంపత్, చైతన్య, లావణ్య, శ్యాంసన్‌లు సత్కరించారు. ఈ సందర్భంగా రక్షణ అధ్యక్షులు సంపత్‌కుమార్ మాట్లాడుతూ వారి సేవలను ప్రశంసించారు. తాను ప్రైవేటు కాలేజీలో పనిచేస్తూ అందులో కొంత భాగం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. పలు సేవా కార్యక్రమాలు ఇప్పటి వరకు చేపట్టినట్లు గుర్తు చేశారు. జాతీయ నాయకులు జన్మదినాలకు అన్నదానాలు, రక్తదానాలు మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తూ తాను 23 సార్లు రక్తదానం చేసి ప్రతి శుక్రవారం రోడ్లపై నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ చేసినట్లు చెప్పారు. గత 10 సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# రైతులకు అందుబాటులో తైవాన్ స్ప్రేయర్లు



**పెండ్లిమర్రి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

కడప ఉద్యాన డివిజన్ పరిధిలోని పెండ్లిమర్రి మండలంలో ఎస్సీ రైతులకు తైవాన్ స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయని అవసరమైన ఎస్సీ రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టాదారుపాసుపుస్తకం, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను తీసుకొని వారి ఆర్‌బీకేలలో పేర్లు నమోదు చేసుకోవాలని ఉద్యాన అధికారి తెలిపారు. రైతులు మొదట మొత్తం ధర చెల్లించి స్ప్రేయర్లు కొనాలని తరువాత 50% రాయితీ వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, తోపుడు బండ్ల వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని, యూనిఫాం ధరించాలన్నారు. క్రమశిక్షణతో ఆటో నడపాలని సూచించారు. అతివేగంతో వాహనం నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు పాల్గొన్నారు.

# పద్మశాలీల సంఘ బైలా ప్రకారమే నడుచుకోవాలి

## – పద్మశాలీ నాయకులు వెంకట సుబ్బరాయుడు, దొంతు తిరుపతయ్య



**కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

పద్మశాలీలు సంఘ బైలా ప్రకారం నడుచుకోకుండా సంస్థను విస్మరించి సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పద్మశాలీ సంఘం నాయకులు వెంకట సుబ్బరాయుడు, దొంతు తిరుపతయ్యలు పేర్కొన్నారు. శనివారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాటాడుతూ 1998లో పద్మశాలీ సేవా సంఘం స్థాపించామన్నారు. అప్పటి నుంచి ఆరు మంది స్థల దాలతో 210 మంది సభ్యుల సహకారంతో పద్మశాలీ సేవా సంఘాన్ని బలోపేతం చేశామన్నారు. ఇటీవల కొందరు అక్రమార్జనకు పాల్పడుతూ కల్యాణమండపం నిర్మించిన అక్కడ వచ్చే నిధులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకొని పద్మశాలలీ సంఘానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కల్యాణ మండపానికి వచ్చే నిధులను సొంతానికి వాడుకుంటున్న అవ్వారు వెంకట సుబ్బయ్య అతని అనుచరులపై చర్యలు తీసుకొని సంఘానికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సోము రామచంద్రరావు, చొప్పా రాధాకృష్ణ, పొట్ట ఆనంద్, పద్మశాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌థెరిసా పోస్టర్ ఆవిష్కరణ



**కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

సేవకు మారు పేరు మదర్ థెరిసా అని రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో తయారు చేసిన మదర్ థెరిసా పోస్టర్లను జిల్లా పరిషత్ మాజీ వైస్‌ఛైర్మన్లు జి.లక్ష్మిరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిసా 114వ జయంతి రోజున పోస్టర్లను విడుదల చేయడం విశేషమన్నారు. కుల మతాలకు అతీతంగా థెరిసా సేవలు అందించిన సేవా మూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి, అబ్దుల్ రాయల్ కరీముల్లా, కిశోర్, రాజ్‌కుమార్, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెప్స్ కంపెనీ బెడ్స్ షోరూంను సందర్శించండి..



**కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

పెప్స్ కంపెనీ స్లీపింగ్ బెడ్స్ షోరూంను సందర్శించండని మంచి క్వాలిటీ బెడ్స్ ఉన్నాయని వాసవీ గ్రూప్స్ ఫర్నీచర్స్ అధినేత రవిశంకర్ అన్నారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవీ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెప్స్ కంపెనీ వారి బెడ్స్ ప్రారంభం సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పెప్స్ కంపెనీ కొత్తదేమీ కాదని పాత కంపెనీ అని అయితే కొత్త కొత్త మోడల్స్ బెడ్స్ వచ్చాయని గత పాతికేళ్ల నుంచి వాసవీ ఫర్నీచర్స్ నడుపుతున్నామని తెలిపారు. కొత్త మోడల్స్ కొత్త రకాల బెడ్స్‌తో పాటు మెడికేటెడ్, బెడ్స్ పిల్లోస్ ఇవన్నీ చూపించడానికి ఏర్పాటు చేశామని కనుక కడప ప్రజలు సందర్శించి మంచి నాణ్యత కలిగిన పెప్స్ కంపెనీ వారి ఫర్నీచర్ వస్తువులు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెప్స్ కంపెనీ అధికారులు, రవిశంకర్ మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో పనిచేసిన యువతకు ఉచిత శిక్షణ

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డీడీయూజీకేవై పథకం ద్వారా సీడప్ సౌజన్యంతో ఉన్నతి స్కీంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో వంద దినాలు పూర్తయిన కుటుంబాలలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందని అర్హతను బట్టి ప్రైవేటు సంస్థలో మంచి జీతంతో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అడ్మిషన్ల కోసం 9063082227 నంబరును సంప్రదించాలని కోరారు.

# బిఎల్ఓలతో ఓటర్ల జాబితాపై సమీక్ష సమావేశం

## తహశీల్దార్ దైవరాజన్

రామసముద్రం, ఆగస్టు 26 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలు, సచివాలయ సిబ్బంది, విఆర్ఓలతో సమీక్ష సమావేశం తహశీల్దార్ దైవరాజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ బిఎల్ఓలు ఇంటింటా తిరిగి నిక్కచ్చిగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఏక్కడా ఏ పొరపాట్లు చేయరా దన్నారు. శనివారం తహశీల్దార్ మండలానికి సంబంధించిన ఓటర్ల జాబితాపై మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేరు ఉండి డోర్‌నెంబర్‌లో లేనివారు, వివాహాలు చేసుకొని బయట ప్రాంతాలకు వెళ్ళిన వారు, మృతి చెందిన ఓటర్లను తొలగించాలన్నారు. ఓటర్ల పేరు డోర్ సిఫ్టింగ్‌లో కూడా ఫారం-8ను పూర్తి చేసి సిఫ్టింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎలక్షన్ కమీషన్ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. బిఎల్ఓలపై ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంతో డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామకోటి

రామసముద్రం, ఆగస్టు 24 ప్రభాతవార్త :

మండలంలోని బలిజవీధిలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శనివారం ఉదయం శ్రీరామకోటి వైభవంగా నిర్వహించారు. స్వామికి ప్రత్యేక అలంకరణచేసి పూజలు, అభిషేకాలు నిర్వహించి శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి రామకోటి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు రామకోటి భజనలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# చౌడమ్మ వృద్ధాశ్రమంలో లీగల్ సర్వీసెస్ క్యాంప్

కడప లీగల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:

కడప నగరం చౌడమ్మ వృద్ధాశ్రమంలో శనివారం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ప్రవేశపెట్టిన నల్సా పథకాలైన నల్సా (లీగల్ సర్వీసెస్‌తో సీనియర్ సిటిజన్స్)పథకం 2016 గురించి వివరించారు. సంరక్షణ, భద్రత కల్పించాల్సిన వృద్ధులను విడిచిపెట్టిన పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించినా శిక్షార్హులవుతారన్నారు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారన్నారు. టోల్ ఫ్రీ నెంబరు 14567 పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్‌ఏజ్ హోం నిర్వాహకులు మరియు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. అలాగే నగరంలోని చిన్నచౌకులో గల ఏపీ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆయన తనిఖీ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల సత్‌ప్రవర్తనతో విద్యను అభ్యసించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. ఏవైనా సమస్య లుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం రావాలి

## నియోజకవర్గ కన్వీనర్ లీలావతి శ్రీనివాస్

రామసముద్రం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కన్వీనర్ లీలావతి శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలంలోని సంతగేటు వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చేలా కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే మైనార్టీలకు, దళితులకు రక్షణ ఉండేదని బిజెపి, వైసిపి ప్రభుత్వంలో అప్రజాస్వామిక పాలన సాగిస్తున్నారనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి బలోపేతం చేయడానికి గ్రామ, మండల నియోజకవర్గ స్థాయిలో కమిటీలని ఏర్పాటు చేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు తీసుకొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ పార్టీలో సభ్యత్వం తీసుకొన్నవారు పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికసంఖ్యలో కార్యకర్తలు సభ్యత్వ నమోదుపై శ్రద్ధ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సురేంద్రరెడ్డి, షామీర్, ముభాకరక్‌ఖాన్, రాజకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా టంగుటూరు గౌసియా

ప్రొద్దుటూరు ఆగస్టు 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన టంగుటూరు గౌసియా ఎన్నిక యింది. ఈ మేరకు విజయవాడ భవానీపురంలో నిర్వహించిన దూదే కుల సంఘ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ భాజీ(ఎస్ఎస్ బాజీ) చేతుల మీదుగా అందుకుంది. మహిళల సమస్యలు పరిష్కరించేందకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. తనకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షునికి, రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట

రాయచోటి ఆగస్టు 26, ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గం లోని మసీదులను సందర్శించి వాటి స్థితిగతులను తెలుసుకొని మౌజం, ఇమామ్ లకు వేతనాలు అందుతున్నాయో లేదో వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్సీ జకియ ఖానం తో పాటు మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్ అన్నమయ్య జిల్లా వైకాపా విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ లను కోరారు రీజినల్ చైర్మెన్ ఫక్రుద్దీన్ షరీఫ్ ఏపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ నూర్ భాషా..హర్ దిల్ మే వైఎస్ఆర్..హమ్ సబ్ జగన్‌కే సాథ్' ప్రచార కార్యక్రమం లో బాగంగ అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో లో శనివారం పర్యటించారు .అన్నమయ్య జిల్లా వైకాపా విభాగం మైనార్టీ అధ్యక్షులు ఇతర మైనార్టీ నేతలతో పాటు మసీద్ కమిటీ సభ్యులతో కలిసి మస్జిద్ ఈ ఉమర్ మసీద్ ను వారు సందర్శించారు.మసీద్ స్థితి గతులతో పాటు ఇతర సమస్యల పై అరాతియడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముస్లిం మైనార్టీలకు రాజకీయ రంగము తో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి అయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. అన్నమయ్య జిల్లా మౌజాం, ఇమామ్ ల స్థితిగతుల పరిశీలకుడిగా బేపారి మహమ్మద్ ఖాన్ ఎంపిక చేస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ సమాజంలో ఉండే అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ ఒక మానవతా హృదయంతో పార్టీలకతీతంగా పనిచేస్తున్నారని బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు ఈయన వెంట ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నూతన వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మైదుకూరు ఆగస్టు 26,ప్రభాతవార్త

మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డి పల్లె పంచాయతీలోని గ్రామ సచివాలయం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను శనివారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించారు.విద్య వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాముఖ్యత ఇస్తున్న ముఖ్యమంత్రి సీఎం జగన్ మాత్రమే అని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎవరికైనా ఏదైనా జరిగితే వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఉచితంగా వైద్యం అందుతుందనే భరోసా కల్పించేలా సీఎం జగన్ విలేజ్ హెల్త్ క్లినిక్ లను ప్రారంభించారని, గ్రామాలలోని ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం జగన్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్లను ఏర్పాటు చేశారన్నారు. గ్రామాలు బాగుంటేనే సమాజం బాగుంటుందని నమ్మిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ శాఖ సలహాదారు పి.నాగార్జున రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి, అట్లూరు సుబ్బారెడ్డి, సర్పంచ్ బండి నాగేంద్ర ప్రసాద్ తదితర వై.యస్.ఆర్.సీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పారిశ్రామికవేత్తలు కావచ్చు



వైవీయూ ఆగస్టు 26, ప్రభాతవార్త

తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకం చిన్న తరహా పారిశ్రామిక వేత్తగా ఎదగవచ్చని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ మష్రూమ్ కల్టివేషన్ సెంటర్ సమన్వయకర్త ఆచార్య చంద్రమతి శంకర్ ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం పై నాగార్జున మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జొన్న విత్తనాల పుట్ట గొడుగుల విత్తనాలు ఎలా తయారు చేస్తారు, వాటి పెంపకానికి గడ్డి, బెడ్ ప్రిపరేషన్, గురించి ప్రయోగాత్మకంగా థిరాటికల్‌గా వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమానికి హాజరైన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ మష్రూమ్ కల్టివేషన్ మంచి ఆదాయం వనరు అని, గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఈ వ్యాపారం చేయవచ్చు అన్నారు. ఇంటర్నెట్ షిప్‌లో భాగంగా వైవికు వచ్చిన విద్యార్థులను ఉపకులపతి అభినందించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య చంద్రమతి శంకర్ మాట్లాడుతూ నాణ్యమైన పుట్టగొడుగులకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. అనంతరం అతిథులు వీసీ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సిబ్బంది దిలీప్ పాల్గొన్నారు.

# జివో 117ను రద్దు చేయాలి



లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నరసింహులు పేర్కొన్నారు శనివారం లక్కిరెడ్డిపల్లిలోని ఆపాస్ కార్యాలయంలో ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నరసింహులు మాట్లాడుతూ రీఅపోర్సనేట్కు సంబంధించి గతంలోప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వు 117 మరియు128 లను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ ఉత్తర్వులు ఆధారంగా పని సర్దుబాటు చేయడం తగదని ఇప్పటికే ఉపాధ్యాయులు వారానికి 40 పీరియడ్లు బోధిస్తూ ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు గతంలో వారానికి 24 నుంచి 30 పీరియడ్లు ఉండేవని పీరియడ్లు పాఠ్యప్రణాళికలు తయారీ టి ఎల్ ఎం తయారీకి ఉపయోగ పడేదని అన్నారు ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థితి సమతల్యం చేయడానికి గతంలో వారానికి 30 పీరియడ్లో ఉండేవని విద్యా వ్యవస్థలో పనిగంటలు లెక్క కాదని పని గంటలు దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులను వేధించడం తగదని బోధన తగిన స్వేచ్ఛతో జరగాలని తెలిపారు .విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే స్వేచ్ఛ ఉపాధ్యాయులకు ఇవ్వాలని ప్రస్తుతము అటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు జూన్ మాసంలో బదిలీలు చేసి సాఫీగా జరగాల్సిన విద్యా సంవత్సరం మరలా పని సర్దుబాటుతో ఉపాధ్యాయు లలో గందరగోళం ఏర్పడిందని బదిలీ పొంది ఉపాధ్యాయులు జీతం అందుకోకుండానే పని సర్దుబాటు పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు గతంలో ఇచ్చిన 117 జీవో ప్రకారం సెక్షన్ లో నిర్వచనం సరిగ్గా లేదని హై స్కూలు ఫ్రీ హై స్కూల్ లలో ప్రతి తరగతి నీ ఒక సెక్షన్ గాభావించి సబ్జెక్టు టీచర్ తప్పనిసరిగా ఉండాలని విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయ నియామకాలు వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్చార్జ్ కె వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు కే నరసింహులు ఆపస్ నాయకులు సుబ్బారెడ్డి,సాయిచరణ్ యాదవ్, రవిశంకర్ , టేకురి వెంకటేశ్వర్లుమండల అధ్యక్షులు నాగులయ్య కోశాధికారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించాలి : శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి ఆగస్టు 26, ప్రభాతవార్త

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో డాక్టర్ జయ ప్రకాష్ రెడ్డి చేనూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ జె పి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధునాతన వసతులతో ఆసుపత్రి ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. పేదలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో మంచి సేవలు అందించి ప్రజా మన్ననలను పొందాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు . కౌన్సిలర్ పల్లా రమేష్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, రామాపురం వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి (బాబు) ,సతీష్, శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాధ పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాలో 394 మందికి ఉద్యోగాలు

## -ఎమ్మెల్యే, చింతల రామచంద్రారెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ కమిషన్ ఛైర్మన్



పీలేరు, ఆగస్టు 26 ప్రబాతవార్తః

పట్టణంలో శనివారం స్కిల్ డెవలప్ మెంటు డిపార్టుమెంటు ఆధ్వర్యంలో ఉచిత మెగా జాబ్ మేళా జరిగింది. ఈ జాబ్‌మేళా కార్య క్రమాన్ని ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాదరెడ్డి, రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంటు శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా జాబ్‌మేళాను నిర్వహించడం వెనుక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల కషి అభినందనీయ మన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడకూడదు అని ఈకార్యక్రమం ద్వారా ఉద్యోగాలు పొంది వారి వారి కుటుంబాలలో ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచి షేక్ హబీబ్‌బాషా మాట్లాడుతూ విద్యాభ్యాసం పూర్తైన తరువాత ఉద్యోగాలు లేకుంటే సమాజంలో తలెత్తుకు తిరగడానికి ప్రతి ఒక్కరు ఒక విధమైన అవమాన భారంతో కలిగి ఉంటారని అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి ఇలాంటి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగి పాల్గొని అర్హత ఉన్నవారు ఉద్యోగాలకు ఎంపికవుతారని తెలిపారు. మెగా జాబ్‌మేళా విజయవంతం చేయడానికి సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా క్షేత్రస్థాయిలో చేసిన కషి అభినందనీయమని కొనియాడారు. ఈకార్యక్రమానికి 1323 మంది నిరుద్యోగులు హాజరుకాగా 394 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైయ్యారని ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సర్పంచి హబీబ్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటుచేశారు. సర్పంచి హబీబ్‌బాషాను ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నెల్లూరు వెంకటాచలపతి, హరిత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, ఏపీ వైర్‌హైస్ గోదాము డైరెక్టర్ పూజారి నాగరాజమ్మ, వైకాపా మహిళా నాయకు రాలు మహిత, సింగిల్ విండో అధ్యక్షులు నారే వెంకటరమణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దండు జగన్‌మోహన్‌రెడ్డి, సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై -2 రమణయ్య, నియోజకవర్గంలోని ఎంపీడీఓలు, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు,గ్రామ ,వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ను ఆకస్మిక తనికీ

## డీఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య



పీలేరు, ఆగస్టు 26 ప్రభాతవార్తః

పట్టణంలో కావలిపల్లెలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను అన్నమయ్య జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో హాజరైన రోగుల వివరాలు సంబంధించిన డీఈఓలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నిర్దేశించిన అన్ని రకాల మందులు ప్రోటోకాల్ ప్రకారం అందుబాటులో ఉంచుకోవాలని, ఓపీ సేవలు పూర్తైన తరువాత మధ్యాహ్నం ఆగ్రామంలో మంచానికి పరిమితమైన రోగులు, హైరిస్కు గర్భవతులు ఇల్లను సిబ్బందితో మందులతో వెల్లి సందర్శించి చికిత్స అందించాలని సూచించారు. అనంతరం రికార్డులను, రిపోర్టులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని తనికీచేశారు. సమస్యాత్మక గర్భిణీల సేవలు తనికీచేసి హైరిస్కు తల్లి నుంచి ఆరోగ్యవంతమైన తల్లి, బిడ్డను ఆసిస్తూ మెరుగైన సేవల్లో భాగంగా తల్లిబిడ్డ సేవల్ని ఇంటి నుంచి ఆసుపత్రికి అక్కడి నుంచి ఇంటికి సుఖప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిన విషయం ప్రతి లబ్దిదారులు గుర్తించాలని గర్భిణీలకు ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ కొండయ్య వివరించారు. ఈకార్యక్రమంలో తలపుల పీహెచ్‌సీ వైద్యులు చంద్రశేఖర్‌నాయక్, సీహెచ్ఓ నారాయణ పర్యవేక్షకులు కుసుమ, భార్గవి అయేషా ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు మీరిచ్చే గౌరవం ఇదేనా : ఆర్‌బికే ఛైర్మన్




తంబళ్లపల్లె, ఆగస్టు 25, ప్రభాతవార్త:

శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య జరిగిన ఆదిపత్యపోరు చినికి చినికి గాలి వానలా మారి నువ్వెంత.. నువ్వెంత అనే స్థాయికి చేరి గందరగోళంగా మారింది. తొలుత మండల ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి మండల స్థాయిలో జరిగే రైతు సంబంధించిన కార్యక్రమాలకు ఆహ్వానించకపోగా కనీసం విత్తనకాయల పంపిణీ వివరాలను అందించకపోవడం ఏంటని ఏవో రమణకుమార్‌ను నిలదీశారు. దీంతో పాటు మండలంలోని ప్రజా ప్రతినిధులకు కనీస మర్యాద ఇవ్వడం లేదని చెప్పగా మిగతా ప్రజా ప్రతినిధులు ఆయనకు అండగా నిలిచారు. ఈ సంఘటనతో సభలో కొంత సేపు గందరగోళం నెలకొంది. ఈ విషయమై ఏవో రమణకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు సమావేశాలు జరిపి సభ్యులను ఆహ్వానించారు. అయితే మీరు హాజరు కాకపోవడానికి నాకు సంబంధం లేదు. విత్తన కాయలు పంపిణీ సైతం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విత్తన కాయలు పంపిణీ చేశానని మీరు మండలంలో ఎక్కడైనా విచారించుకోవచ్చని మీకు సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం నాకు లేదంటూ ఘాటుగా సమాచారం ఇచ్చారు. అదే విధంగా కన్నెమడుగు ఎంపీటీసీ మహేష్ వాటర్‌షెడ్‌లో జరిగే సమావేశాలు అభివృద్ధి పనుల సమీక్షలకు పిలవకుండా ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నట్లు వాటర్‌షెడ్ పీవో ఖాజామొహిద్దీన్‌పై విరుచుకుపడ్డారు. పీవో మాట్లాడుతూ వాటర్‌షెడ్ మీటింగ్‌లకు ఆహ్వానం పలుకుతూ పనులు చేస్తున్నట్లు సంజాయిషీ ఇచ్చారు. ఎంపీపీతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు సర్దిచెప్పడంతో సమస్య సద్దుమణిగింది. ఈ రెండు సంఘటనలతో మండల మీట్ రసాభసాగా మారింది.

# దువ్వూరులో భారీ వర్షం

దువ్వూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోనూ, చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలో 46.8 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆగస్టు నెలలో 10 రోజుల క్రితం వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో పొలాలు పూర్తి పదును అయ్యాయని రైతులు భావిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షం లేకపోవడంతో పంటలు ఆలస్యం అవుతున్నాయి. అటు కేసీకి నీరు రాకపోవడంతో ఆయకట్టు కింద పంట సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో అక్కడక్కడ ఆరుతడి పంటలు వేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ఎట్టకేలకు భారీ వర్షం రావడంతో మండల రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ మండలంలో ఎరువుల నిల్వలు ఉంచినట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

# వైభవంగా రెండవ శ్రావణ శనివారం పూజలు

రామసముద్రం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలసిన గెవితిమ్మరాయ మోరులో వెలసిన శ్రీ లక్ష్మీ జనార్ధనస్వామి ఆలయంలో శ్రావణ శనివారం పూజలు వైభవంగా నిర్వహించారు. చెంబకూరులోని గట్టు వేంకటేశ్వరస్వామి, తిరుమలరెడ్డిపల్లెలో వీరాంజనేయస్వామి ఆలయాల్లో చంద్రారెడ్డి, రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డిల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణలు చేసి అభిషేకం, అర్చనలు నిర్వహించిన అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ముఖ్యంగా మోరుకొండలో రెండవ శనివారం పూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. గెవితిమ్మరాయస్వామి ఆలయంలో అర్చకులు కులశేఖర్, అనీల్‌స్వామి, బాబుస్వామిలు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజలకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# డాక్టర్ వైయస్ఆర్ ఎఎఫ్ఎయూ పరీక్షా ఫలితాలు విడుదల

వైవీయూ ఆగస్టు 26, ప్రభాతవార్త

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ లోని ఆర్కిటెక్చర్ విభాగం సంబంధించిన రెండవ సెమిస్టర్,నాలుగవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్, రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్ రెడ్డి విడుదల చేశారు. శనివారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగం తో కలిసి ఫలితాలను స్క్రీన్ పై విడుదల చేశారు. వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ రెండవ సెమిస్టర్ లో 93 శాతం నాలుగవ సెమిస్టర్ లో 83 శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామన్నారు.అతి తక్కువ సమయంలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్ష విభాగంను వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్ అభినందించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి,అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఇ.సి.సుప్రియ,పరీక్షల నియంత్రణ సహాయ అధికారి ఉదయ ప్రకాష్ రెడ్డి,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్ఆర్ ఎఫ్ఎయూలో యాంటీ ర్యాగింగ్ పోస్టర్లు ఆవిష్కరణ



వైవీయూ ఆగస్టు 26, ప్రభాతవార్త

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం యూనివర్సిటీలో ర్యాగింగ్ పర్యవసానాలను తెలియజేసే పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ క్యాంపస్‌ను ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దడం జరుగుతోం దన్నారు. విద్యార్థులంతా ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ర్యాగింగ్ కు పాల్పడి విద్యార్థులు తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ర్యాగింగ్ నియంత్రణకు వర్సిటీలో ప్రత్యేక కమిటీలను నియమించడం జరిగిందన్నారు. విభాగంలో, హాస్టల్స్, భోజనశాలలు, క్యాంటీన్లు, మైదానాలు తదితర ప్రదేశాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిదన్నారు. యూని వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సి సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ ను పూర్తిస్థాయిలో నిరోధించడం జరుగుతోందన్నారు.విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యా ర్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని,మీ తల్లిదం డ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ పోస్టర్ డిజైన్,లోగో డిజైన్,వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబెర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజాభిషేకాలు

గోపవరం,ఆగస్టు 26 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనర సింహ స్వామి వారికి నిజ శ్రావణ మాసం రెండవ శనివారం తెల్లవారు జామునుంచి ప్రత్యేక పూజాభి.షేకాలను నిర్వహించారు.సమీప గ్రామాలనుంచి అదిక శాతం భక్తులు హాజరై అలంకరణలో ఉన్న లక్ష్మీనరసింహ స్వామిని కన్నుల పండుగగా దర్శించుకొన్నారు.ఈ ఆలయంలోని నరసింహ స్వామిని దరి శ్ంచు కొంటున్న వారి సమస్యలు పరిస్కారం అవుతాయని భక్తుల ప్రఘాడ నమ్మకం.ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వారా పలు సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలను పంపిణీ చేసారు. దాతల సహకారంతో అన్న దాన కర్యాక్రమం జరిగింది.గ్రహ చీడ పీడల లాంటి పలు రకాలైన దోషాలకు గురైన వారికోసం ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.కార్య క్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకు పౌష్టికాహార వారోత్సవాలు



కేవి.పల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్తః

పీలేరు సీడీపీఓ ప్రాజెక్టు పరిధిలోని గ్యారంపల్లె ఆధ్వర్యంలో సీడీపీఓ రాజమ్మ హాజరై మాట్లాడుతూ ప్రీ యాక్టివిటీస్, పీపీ1, పీపీ2 పుస్తకాల గురించి వైఎస్సార్ యాప్ గురించి వివరించారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రతి సెంటర్‌లో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించాలని తెలిపారు.